తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

గురువారం 26 ఫిబ్రవరి 2026

పేజీలు : 8

Follow :




## రూఫ్ టాప్ సోలార్ సిస్టం పనులను

# వెంటనే పూర్తి చేయాలి

### ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదులో వేగం పెంచాలి : కలెక్టర్ బి చంద్రశేఖర్





**కనగల్లు, ఫిబ్రవరి 25(జనంసాక్షి):**
జిల్లాలో పైలెట్ పద్ధతిన ఎంపిక చేసిన గ్రామాలలో గృహ జ్యోతి లబ్ధిదారులకు అమలు చేస్తున్న "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు పనులను మార్చి మొదటి వారంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. బుధవారం ఆయన కనగల్ గ్రామంలో టి ఎస్ రెడ్ కో ఆధ్వర్యంలో గృహజ్యోతి లబ్ధిదారులకు అమలు చేస్తున్న "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" పనులను పరిశీలించారు. కనగల్ గ్రామంలో 292 మంది గృహ జ్యోతి లబ్ధిదారులు ఉండగా, వీరికి రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు చేసేందుకు పైలెట్ పద్ధతిన ఎంపిక చేయడం జరిగిందని, అంతేకాక జిల్లాలోని అనుముల మండలం అనుముల, దేవరకొండ మండలం ముదిగొండ గ్రామాలలో సైతం పైలెట్ పద్ధతిన "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 81 గ్రామాలలో ఈ పథకం అమలు చేయనుండగా, నల్గొండ జిల్లాలో మూడు గ్రామాలు ఇందుకు ఎంపిక కావడ్డాయని. ఈ మూడు గ్రామాలలోని గృహ జ్యోతి లబ్ధిదారుల ఇళ్లపై రెండు కిలోవాట్ల " రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ను ముందుగా ఎంపిక చేసిన లబ్ధిదారుల గృహాలపై "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేసేందుకు ఉన్న అనుకూలతను అధికారులు సర్వే నిర్వహించి అనంతరం "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రెండు ,మూడు రోజుల్లో పైన పేర్కొన్న మూడు గ్రామాలలో మిగతా 2లో



## గ్రామ సర్పంచ్ ఎలక్ట్రిషన్ గా మారిన వేళ

**కనగల్లు, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)**
మండలంలోని ఎం గౌరారం సర్పంచ్ ఊరే లింగయ్య గ్రామపంచాయతీలో ఉన్న విద్యుత్ స్తంభంపై లైట్ రిపేరు ఉందన్న విషయాన్ని గమనించి ఎలక్ట్రిషన్ గా మారి స్ట్రీట్ లైటును బాగు చేసి అమర్చారు. అలాగే గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా కొనసాగే పైప్ లైన్ లీకేజ్ కావడంతో గ్రామస్తులు లీకేజీ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లగా స్పందించి పైప్ లైన్ జాయింట్ కప్లింగ్ సర్దుబాటు చేసి నీటి సరఫరా యధా విధంగా జరిగేలా చూశారు. సమస్యలపై స్పందించి తక్షణ పరిష్కారం చూపినందుకు గ్రామస్తులు ఆయనను అభినందించారు.

## డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనది

### పోలీసుల ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం



- రోడ్డు ప్రమాదాల నివారణకై డ్రైవర్లు డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలి
- ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరాలనేది అరైవ్ అలైవ్ ఉద్దేశ్యం
- పోలీస్ సామాజిక సేవగా డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షల శిబిరం
- అరైవ్ అలైవ్ భద్రత మహా ఉద్యమం నిరంతరంగా కొనసాగుతుంది
- జిల్లా ఎస్పి కె.నరసింహ ఐపిఎస్

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
రోడ్డు ప్రమాదాల నివారణ, గమ్యం చేరడం ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర పోలీసు డిజిపి ప్రారంభించిన 'ఆరవ్ అలైవ్' మహా ఉద్యమం కార్యక్రమం 2వ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా హుజూర్ నగర్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని టౌన్ హాల్ నందు ఏర్పాటుచేసిన వివిధ రకాల వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని బుధవారం జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ డ్రైవర్ వృత్తి చాలా కష్టతరమైన పనిని ఈ వృత్తిని ఎంచుకొని నిర్విరామంగా కష్టపడుతూ డ్రైవర్లు ఆరోగ్యాలను లెక్క చేయలేకపోతున్నారని ఎస్పి అన్నారు. డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, డ్రైవర్ కంటి చూపు బాగా ఉంటే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని తెలిపారు. డ్రైవర్లకు వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం జరుగుతుంది అలాంటి వారు కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకొని తగిన జాగ్రత్తలు పాటించాలి. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని అన్నారు. చాలామంది డ్రైవర్లు కంటి చూపులు అశ్రద్ధ చేస్తున్నారని ఉద్దేశంతో రాష్ట్ర డిజిపి ఇచ్చిన పిలుపు మేరకు ఆరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల వైద్య శిభిరం ఏర్పాటు చేశాము. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి, స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, లైన్స్ క్లబ్ డాక్టర్లు, హర్షిని ఐ కేర్, స్థానిక కంటి ఆసుపత్రుల డాక్టర్ల సహకారంతో పెద్ద ఎత్తున కంటి పరీక్షలు నిర్వహించాం అని తెలిపారు. రోడ్డు భద్రత అంటే రోడ్డు పై ప్రయాణించే వాహనదారులు వాహనాలను జాగ్రత్తగా నడిపి ప్రమాదాలను నివారించడం. రోడ్డు భద్రత రోడ్డు ప్రమాదాల నివారణలోడ్రైవర్ల పాత్ర అత్యంత కీలకము, ప్రతి వహనదారుడు డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలి, మిగతా 2లో

## పాఠశాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

### కలెక్టర్ బి చంద్రశేఖర్



**నల్గొండ, ఫిబ్రవరి 25 జనంసాక్షి:**
పాఠశాలలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా విద్యార్థులు వ్యక్తిగతంగా కూడా శుభ్రంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఆయన మిగతా 2లో

### రాజ్యా నాయక్ తండాలో

## ఉపాధి హామీ కూలీ మృతి



**నాంపల్లి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)**
నాంపల్లి మండలంలోని రాజ్యా నాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం ఉదయం ఉపాధి హామీ పనిచేస్తున్న రమావత్ లక్ష్మణ్ తండ్రి కృష్ణ వయసు (73) ఆకస్మికంగా మరణించాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రమావత్ రూప్ సింగ్ వ్యవసాయ భూమిలో అభివృద్ధి పనులలో భాగంగా రాళ్లు తీస్తున్న క్రమంలో ఆకస్మికంగా అస్వస్థతకు గురై కింద పడిపోవడం జరిగింది తోటి కూలీలు గమనించి సిపిఆర్ చేసి 108 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్ వచ్చేసరికి మరణించడం జరిగింది. ఇట్టి సమాచారం ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్,ఏపీఓ తెలియజేయగా,ఏపీవో గుంటుక వెంకటేశం,సర్పంచ్ రమావత్ బుజ్జి, టెక్నికల్ అసిస్టెంట్ అంజయ్య పని జరిగే ప్రదేశానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి పోస్టుమార్టం చేపించాల్సిందిగా కుటుంబ సభ్యులకు సూచించారు.

జనంసాక్షి

# రూఫ్ టాప్ సోలార్ సిస్టం పనులను వెంటనే పూర్తి చేయాలి

సర్వే పూర్తయిన వెంటనే" రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవా లని కనగల్ గ్రామంలో ఇదివరకే 77 ఇళ్లపై "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు మొదలైనయని పేర్కొన్నారు. "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు వల్ల గృహజ్యోతి లబ్ధిదారులకు సోలార్ ద్వారా విద్యుత్తు అందుతుంది. దీంతో వారు 200 లోపు యూనిట్ల విద్యుత్తును వినియోగించుకుని తక్కిన విద్యుత్తును గ్రిడ్ కు అనుసంధానం చేయడం జరుగుతుందని వివరించారు. రెండు కిలోవాట్ల "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు ద్వారా సుమారు 240 యూనిట్ల వరకు విద్యుత్తు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది దీని ద్వారా ఇటు లబ్ధిదారులకు, అటు ప్రభుత్వానికి ,రెండు వైపులా మేలు కలిగే ఈ పథకం పైలెట్ పద్ధతిన విజయవంతం అయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది తెలియజేశారు.మొదటి విడతన పైలెట్ పద్ధతిని చేపట్టిన" రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్" పనులను నల్గొండ జిల్లాలో త్వరితగతిన పూర్తి చేసే విషయమై జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా కనగల్, హాలియా మండలాలలో బుధవారం తనిఖీ చేపట్టడం జరిగిందని. అర్హత కలిగిన లబ్ధిదారులకు సోలార్ సిస్టం ఏర్పాటు చేసేందుకు అవకాశాలను పరిశీలించి నిర్దేశించిన సమయంలో సోలార్ సిస్టం యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమీపంలోనే నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ పరిశీలిస్తూ లబ్ధిదారురాలు నల్లబోతు వెంకటమ్మతో మాట్లాడుతూ ఇంతవరకు ఎంత ఖర్చు అయిందని , ఇంటి నిర్మాణం ఎప్పుడు మొదలుపెట్టారని బిల్లులు వస్తున్నాయా,అని ఆమెనుఅడిగారు. మొదలుపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనులన్ని త్వరితగతిన పూర్తిచేయాలని, అలాగే బిల్లులు సైతం చెల్లిస్తున్నామని, ఎలాంటి అకౌంట్ సమస్యలు లేవని, శాంక్షన్ ఆర్డర్ తీసుకున్న తర్వాతే ఫోటో క్యాప్చర్ చేసుకొని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు.మండల వ్యవసాయ అధికారి బి అమరేందర్ గౌడ్ తో మాట్లాడుతూ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ నెలాఖరునాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలో ఇప్పటివరకు కేవలం 47% మాత్రమే ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం జరిగిందని, అందువలన రైతులందరూ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా అవగాహన కల్పించి ప్రోత్సహించాలని, మండలంలో నూటికి నూరు శాతం రైతులు ఫార్మర్స్ రిజిస్ట్రీ కావాల్సిన అవసరం ఉందని అన్నారు.రైతులు ఎవరైనా ఇతర ప్రాంతాలలో ఉన్నట్లయితే వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించి ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా బాధ్యత తీసుకోవాలని స్థానిక సర్పంచ్ మురళీధర్ ను కోరారు. కలెక్టర్ వెంట రెడ్ కో జిల్లా మేనేజర్ సంతోష్, జిల్లా పంచాయతీ అధికారి జె. శంకర్, డి పి ఆర్ ఓ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ బి పద్మ, ఎంపీడీవో ఏ. వేద రక్షిత, విద్యుత్ఏ. ఇ. ఆర్. జే. ఎన్. కుమార్, ఎంపీ ఓ పి సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి వీరబాబు, వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్, పంచాయతీ కార్యదర్శులు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనది

### పోలీసుల ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం



రోడ్డుపై ఎడమ వైపున వాహనాన్ని నడపాలి, ఎక్కడపడితే అక్కడ అవహనాలు నిలపవద్దు, తప్పుడు మార్గంలో వాహనాలు నడిపిస్తే ప్రమాదాలు సంభవిస్తాయి అన్నారు. డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి అంటూ, వాహనాలు నడిపేటప్పుడు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలను పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, కారులో సీట్ బెల్ట్, ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదని, అలసట, నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ వంటి పత్రాలు కలిగి ఉండాలి. బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని ఎస్పీ పేర్కొన్నారు. ఈ శిబిరం ద్వారా 500 వందలకు పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సిఐ చరమంద రాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, స్థానిక ఎస్ఐ మోహన్ బాబు, గరిడేపల్లి ఎస్సై నరేష్, పాలకవీడు ఎస్ఐ కోటేష్, హుజూర్ నగర్ ఏరియా హాస్పటల్ సూపరింటెండెంట్ డా.ప్రవీణ్ కుమార్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ జిలానీ, డాక్టర్లు నాగేందర్, హర్షిని, కంటి హస్పటల్ డాక్టర్ మల్లిక, లైయన్స్ క్లబ్ డాక్టర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

### ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు సన్మానం





**హుజూర్ నగర్, (జనంసాక్షి):** తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ మున్సిపాలిటీ నూతనంగా ఎన్నికైనటువంటి చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చికూరి రామచంద్రయ్య, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జే సత్యనారాయణ, హుజూర్ నగర్ మండల అధ్యక్షులు వై. సైదారావు, ప్రధాన కార్యదర్శి ఎం. సైదులు, కోశాధికారి సింగారపు వాసు, ఎం.వీరబాబు, జల్లా రవి, దాసరి వీరబాబు, ఆర్ శ్రీనివాస చారి, ఎన్ నాగేశ్వరరావు, వెంగళరావు, ఆర్ వీరబాబు, జడ వెంకన్న, బండారు విజయ్, కోటయ్య, ఉపేందర్, సమీర్ తదితర యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

### కలెక్టర్ బి చంద్రశేఖర్



నల్గొండ జిల్లా అనుముల మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలోని మరుగుదొడ్లు తాగునీటి కొళాయిలు తరగతి గదులు పరిసరాలను పరిశీలించారు. తాగునీటి కొళాయిల ద్వారా నీరు రాకపోవడం గమనించి ఎప్పటికప్పుడు తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. నల్లాల లీకేజీలను వెంటనే సరిచేయాలని సూచించారు. మరుగుదొడ్లను ప్రతిరోజు మూడు సార్లు శుభ్రం చేయించాలని చెప్పారు. మరుగుదొడ్లలో చీకటి ఉండటంతో వెంటనే విద్యుత్ బల్బులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పాఠశాల పరిశుభ్రతతో పాటు విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణ కూడా ముఖ్యమని చెప్పారు. పాఠశాలకు వచ్చిన ఫర్నిచర్ ను తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మరుగుదొడ్లు ఉపయోగించిన తర్వాత తప్పనిసరిగా నీటిని వాడాలని సూచించారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంటే రోగాలు దరిచేరవని తెలిపారు.అంతకు ముందు రెడ్ కో ఆధ్వర్యంలో పైలెట్ విధానంలో అనుముల గ్రామానికి మంజూరైన రూఫ్ టాప్ సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గృహ జ్యోతి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు విషయమై అవగాహన ఉందా అని ప్రశ్నించారు. ఫోటోలు తీసుకున్నారా అని ఆరా తీశారు. కలెక్టర్ వెంట హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, రెడ్ కో జిల్లా మేనేజర్ సంతోష్ , మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీనివాస్ రెడ్డి తహసిల్దార్ రఘు ట్రాన్స్కో తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉపకేంద్రం, అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ



రామన్నపేట, ఫిబ్రవరి 25 (జనంసాక్షి): మండలంలోని సిరిపురం గ్రామంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, అంగన్వాడి నూతన భవన నిర్మాణాలకు గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యం జ్యోతి వార్డు సభ్యులు జెల్ల సూర్యకళ శ్రీనాథం, గాదె శంకరయ్య, కూనూరు రమేష్, పున్న వెంకటేశం, పగడాల లక్ష్మి, మోటె స్వామి, కంకల అర్చన మల్లేశం, కట్ట భాను, సతీష్ రెడ్డి, గాదె యాదగిరి, సంగిశెట్టి మహేష్ ఆరోగ్య ఉప కేంద్రం స్థల దాత రాపోలు నర్సయ్య, అంగన్వాడి టీచర్స్, హెల్త్ డిపార్ట్మెంట్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శోభనాద్రిగూడెం గ్రామంలో నూతన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమం



**చింతలపాలెం (జనంసాక్షి)** చింతలపాలెం మండలం, శోభనాద్రి గూడెం గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి,సర్పంచ్ అమెర విజయలక్ష్మి వెంకటేశ్వర్లు,ఈ సందర్భంగా నందిరెడ్డి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో 5 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరయ్యాయన్నారు,గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి మరింత కృషి చేస్తామ ని,గ్రామాభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సూరంశెట్టి ధనలక్ష్మి హనుమంతరావు,కన్నా హనుమంతరావు, కేతిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మేడిశెట్టి హనుమంత రావు,సూర్యంశెట్టి రామకృష్ణ,బొప్పిడి ఇన్నయ్య,కాటిబోయిన నాగమణి,తోట హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం మాట నిలబెట్టిన రెండవ వార్డు కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ సైదులు



**హాలియా, ఫిబ్రవరి 25 జనం సాక్షి:** హాలియా మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉండడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని స్థానికులు రెండవ వార్డు కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ?సైదులు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన కౌన్సిలర్ తన సొంత నిధులతో బుధవారం మట్టి పోయించి రహదారులకు మరమ్మతులు చేపట్టించారు. పనులు పూర్తవడంతో కాలనీ ప్రజలు, వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారంలో తక్షణ చర్యలు తీసుకున్న కౌన్సిలర్‌ను వార్డు ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కుందూరు శ్యాంసుందర్ రెడ్డి, బాబుద్దిన్, మదన్ రెడ్డి, నాగరాజు, కృష్ణ, శేఖర్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**రామన్నపేట, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):**
మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన పోనుగోటి లింగారావు కుమార్తె వివాహ వేడుకలు పట్టణ కేంద్రంలోని గరిక వేదశ్రీ గార్డెన్ లో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ ఎంపీటీసీలు దోమల సతీష్, ఎండి అమీర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండాల రాంబాబు ఉప సర్పంచ్ చొప్పరి నరసింహ వార్డు మెంబర్లు బైరోజు పురుషోత్తం, నల్ల సైదులు, కన్నెబోయిన వెంకటేశం నాయకులు గట్టు భిక్షం, బైరోజు ధనుంజయ, వల్లమల్ల ఆనందు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టరును ఢీకొట్టిన బైకు




**చింతలపాలెం(జనంసాక్షి)**
మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో సాయంత్రం ఐదు గంటల సమయంలో ట్రాక్టర్ రోడ్డు మలుపు తిరుగుతుండగా ఎదురుగా స్పీడ్ గా వస్తున్న బైకు ట్రాక్టర్ ట్రక్కుని ఢీకొని బైక్ పై ఉన్న భాను సాయి, కిరణ్ కింద పడిపోయారు తలకు బలమైన గాయాలు తగిలాయి వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో వారిని స్థానిక జువారి అంబులెన్స్ లో జగ్గయ్యపేటకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## విద్యార్థులు కష్టంతో కాదు ఇష్టంతో చదవాలి

**వలిగొండ, ఫిబ్రవరి 25 (జనం సాక్షి)**
మండలంలోని కేజీబీవీ బాలికల వసతి గృహాన్ని ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఎమ్మార్వో దశరథ, ఎంఈఓ భాస్కర్, ప్రత్యేక అధికారి దుర్గ సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యక్షంగా సమావేశమై పాఠశాలలో అందిస్తున్న భోజన నాణ్యత, వండించే ఆహార పదార్థాల పరిమాణం, వాటి తరచుదనం, ఉపాధ్యాయులు అందుబాటు, అత్యవసర పరిస్థితులలో వైద్య సదుపాయాలు లభ్యత వంటి అంశాలపై వివరాలను తెలుసుకున్నారు. అధికారులు విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత అధికారులకు సరైన మార్గం ద్వారా తెలియజేయాలని సూచించారు. పదవ తరగతి పరీక్షల సన్నాహాలు పైన ఆరా తీసి, పరీక్షలను సులభంగా రాయడానికి అనుసరించాల్సిన చిట్కాలు, పద్ధతులపై మార్గ నిర్దేశం చేశారు. పదో తరగతి ఫలితాలలో అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని భవిష్యత్తులో ఉన్నత అధికారులుగా ఎదిగి తల్లిదండ్రులకు చదివిన పాఠశాలకు గర్వ కారణంగా ఉండాలని ప్రోత్సహించారు.





## అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి

**సూర్యాపేట(జనంసాక్షి):**
వార్డుప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని 14వ వార్డు కౌన్సిలర్ గాలి సాయికిరణ్, బీఆర్ఎస్ నాయకులు గుండపనేని కిరణ్ లు అన్నారు. గత రెండు రోజులుగా కొన్ని సాంకేతిక కారణాల కారణంగా మంచినీటి సరఫరా ఆగిపోవడంతో వార్డు ప్రజల కోరిక మేరకు అవసరమైన వారికి ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్నామన్నారు.కౌన్సిలర్ గాలి సాయికిరణ్ మాట్లాడుతూ తనకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించిన 14వ వార్డు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, వార్డు ప్రజల అభివృద్ధే తన లక్ష్యమని అన్నారు.వార్డులోఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటానని తెలిపారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం పరీక్షలకు 7గురు గైర్హాజరు



**కారేపల్లి,ఫిబ్రవరి25(జనంసాక్షి) :**
కారేపల్లి మండలం ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమైనాయి. ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలకు 516 మంది హాజరు కావల్సి ఉండగా 7గురు విద్యార్థులు గైర్హాజరుకావటంతో 509 మంది హాజరైనారు. మోడల్‌స్కూల్ సెంటర్‌లో ముగ్గురు, ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో నల్గురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఉదయం 9 గంటల లోపే హాజరయ్యారు వారిని తనిఖీచేసిన అనంతరం పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. పరీక్ష కేంద్ర సమీపంలోని షాపులను మూసివేశారు.

## భూదాన్ బాధితులకు కేటీఆర్ అండ

### కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయండి

**కారేపల్లి,ఫిబ్రవరి25 (జనంసాక్షి) :**



ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూములలో నివాసం ఉంటున్న బాధితులకు అండగా బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్) అండగా నిలుస్తున్నారని మాజీ దిశ కమిటీ సభ్యులు బీఆర్ఎస్ నాయకులు లాకావత్ లక్ష్మన్ అన్నారు. బుధవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ నిలువ నీడలేని పేదలు ప్రభుత్వ భూములలో ఇండ్లు కట్టుకోని నివసిస్తుంటే వారి ఆశలను చిదిమివేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లను నిర్దక్షిణంగా కూల్చివేసిందని విమర్శించారు. బాధితులను కలిసి వారికి అండగా నిలవటానికి కేటీఆర్ గురువారం ఖమ్మం రానున్నారని లక్ష్మన్ తెలిపారు. సింగరేణి మండల బీఆర్ఎస్ నాయకులు హాజరుకావాలని కోరారు.

## చండూరులో వైభవంగా శ్రీ మార్కండేశ్వర స్వామి విమాన రథోత్సవం

**చండూరు, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)**



చండూరు మండల కేంద్రంలో వెలసిన శ్రీ మార్కండేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం స్వామివారి విమాన రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. రథారోహణ బ్రహ్మోత్సవాల పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో ఉదయం నుండే ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయ అర్చకులు పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలకు శాస్త్రోక్తంగా అభిషేకాలు, విశేష అర్చనలు నిర్వహించారు. అనంతరం సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంపై స్వామివారిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు.శ్రీ మార్కండేశ్వర స్వామి దర్శనం కోసం చండూరుతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. 'హరహర మహాదేవ' శంభో శంకర' అన్న నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. భక్తుల జనసందోహం మధ్య రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది.మహిళల భాగస్వామ్యం: మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.దర్శనం అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ వేడుకలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు వేలాదిమంది భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
2025-26 ఆర్థిక సంవత్సర మూడవ త్రైమాసికకు సంబంధించి డిసిసి బ్యాంకర్ల సమావేశం ను బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చైర్మన్ గా, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకట నాగ ప్రసాద్ కన్వీనర్ గా నిర్వహించారు.మూడవ త్రైమాసికం సంబంధించి ఏప్రిల్ 2025 నుండి డిసెంబర్ 2025 వరకు రుణాలకు సంబంధించి వ్యవసాయ రుణాలలో వార్షిక బడ్జెట్ 3915.15 కోట్లు లక్ష్యంగా పెట్టుకుంటే ఇందులో 9 నెలలు వ్యవధిలో 3568.08 కోట్లు వృద్ధి సాధించారని తెలిపారు.దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలలో వార్షిక బడ్జెట్ 2999.48 కోట్లు లక్ష్యంగా పెట్టుకుంటే ఇందులో 9 నెలల వ్యవధిలో 3075.68 కోట్లు వృద్ధి సాధించారని అన్నారు.ప్రాధాన్యత రంగాలలో వార్షిక బడ్జెట్ 9723.13 కోట్లు లక్ష్యంగా పెట్టుకుంటే ఇందులో 9 నెలల వ్యవధిలో 7826.27 కోట్లు ప్రజలకు అందించి 80.49 శాతం శాతం వృద్ధి సాధించారని పేర్కొన్నారు.మొత్తం వ్యవసాయ రుణాలు వార్షిక బడ్జెట్ 6914.63 కోట్లు లక్ష్యంగా పెట్టుకుంటే ఇందులో 6643.76 కోట్లు ప్రజలకు అందించి 96.08 శాతం వృద్ధి సాధించారని వివరించారు.మొత్తం జిల్లా వార్షిక ప్రణాళికలో వార్షిక బడ్జెట్ 11919.74 కోట్లు లక్ష్యంగా పెట్టుకుంటే, ఈ బడ్జెట్ లో 10541.35 కోట్లు ప్రజలకు అందించి 88.44 శాతం వృద్ధి సాధించారని వివరాలు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, ఆర్బిఐ ఎల్డిఓ గోమతి, నాబార్డ్ జిల్లా మేనేజర్ రవీంద్ర నాయక్, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ అనిల్ కుమార్, యూనియన్ బ్యాంక్ డీజీఎం సుధాకర్ రావు, ప్రసన్న కుమార్, శంకర్ రావు,జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం నాయక్, సంక్షేమ అధికారులు శంకర్, నరసింహ, నరసింహారావు,జిల్లాలోని రీజినల్ బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కందుకూరు లో టీఎక్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

**యాదగిరిగుట్ట రూరల్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)**



యాదగిరిగుట్ట మండలం లోని చిన్న కందుకూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో టీ ఎక్స్ హాస్పిటల్ ఉప్పల్ సహకారంతో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో గ్రామంలోని వృద్ధులు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డాక్టర్లు పలువురికి టెస్టులు చేసి తగిన మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో చిన్న కందుకూరు గ్రామ సర్పంచ్ బొల్లారం లింగస్వామి, ఉప సర్పంచ్ కాటం.శ్రీకాంత్ మరియు వార్డు సభ్యులు, నమిలే జైపాల్, ఎర్ర ప్రసాద్, దొడ్డి వినయ్, ఎర్ర గౌరీ, గడ్డం కనకరాజు, ఎర్ర మల్లయ్య, దొడ్డి సంతోష, గడ్డం స్వాతి, ఎర్ర కవిత, మరియు మాజీ సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నిర్వహించిన టిఎక్స్ హాస్పిటల్ బృందానికి, చిన్న కందుకూర్ గ్రామపంచాయతీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

✧వైద్య సిబ్బందితో సమావేశం ✧పోచంపల్లిలో వైద్య సేవల బలోపేతానికి చర్యలు
✧అత్యవసర చికిత్సకు ప్రత్యేక సిబ్బంది నియామకం అవసరం
✧ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేయాలి
✧మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 25(జనంసాక్షి):** పట్టణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు వైద్య సిబ్బందిని కోరారు. బుధవారం పురపాలక కార్యాలయంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ బీపీ, షుగర్ తదితర సాధారణ వ్యాధులతో వచ్చే రోగుల కోసం అవసరమైన మందులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని సూచించారు. డ్యూటీ సమయం ముగిసిన తర్వాత కూడా అత్యవసర చికిత్స కోసం వచ్చే రోగులకు ప్రాథమిక చికిత్స అందించి, అవసరమైతే మెరుగైన వైద్యం కోసం మార్గనిర్దేశం చేయాలని పేర్కొన్నారు. 15,000 జనాభా గల పోచంపల్లి మున్సిపాలిటీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే సహకారంతో సంబంధిత మంత్రిని త్వరలోనే కలవనున్నట్లు తెలిపారు. అలాగే పట్టణ ప్రజలకు 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రైవేట్ ఆస్పత్రుల ప్రతినిధులతో కూడా త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.



## శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎంఎల్ఏ రాగమయి

**పెనుబల్లి, ఫిబ్రవరి 25(జనంసాక్షి)**
సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి బుధవారం పెనుబల్లి మండలం యడ్ల బంజర్ గ్రామం లో శ్రీ షిరిడీ సాయి బాబా నూతన గుడి నిర్మాణం విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలా పాల్గొన్నారు.సందర్బంగా భక్తులు తో కలిసి ప్రత్యేకపూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లొ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు, గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.



## పార్దివా దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

**హాలియా ఫిబ్రవరి 25 జనంసాక్షి**
నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ చెందిన. (పైలాన్ ) 11వ వార్డు చెందిన కుంట వెంకటలక్ష్మి అనారోగ్యం కారణంగా మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పార్దవ దేహానికి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెన్ను సుందర్ రెడ్డి. కౌన్సిలర్ నకిరేకంటి సైదులు మాజీ కౌన్సిలర్ హీ రే కార్ రమేషుమక్సూద్ అర్జున్ శివ. బవుదూర్ కోదండం రాజు. పల్ల వో ళ్ళ శీను తదితరులు పాల్గొన్నారు.

## నోముల భగవత్ పరమార్శ



**హాలియా. జనం సాక్షి ఫిబ్రవరి 25**
నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ 6 వ వార్డ్ కు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త పిట్ట సైదులు అనారోగ్యంతో బాధపడు తున్నారన్న విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ చెన్ను సుందర్ రెడ్డి,మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆదాసు విక్రమ్, కౌన్సిలర్ నకిరేకంటి సైదులు, మాజీ కౌన్సిలర్ హిరే కార్ రమేష్ జీ, చంద్ర మౌళి, ఘని, శాంతా కుమారి, అర్జున్ శివ, బహుదూర్, రాజా,చిత్రం శ్యామ్, మంద కిషోర్,ప్రేమ్ బన్ని తదితరులు పాల్గొన్నారు..

## మహిళా సంఘం భవనానికి భూమి పూజ

వలిగొండ, ఫిబ్రవరి 25 (జనం సాక్షి)
మండలంలోని వేములకొండ గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మిస్తున్న మహిళా సంఘం భవనానికి సర్పంచ్ ఏర్పుల వెంకటేశం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబటి సాయికుమార్, వార్డ్ మెంబర్స్ సలబద్రి అభినయ్ కుమార్, కాడిగళ్ళ రామ నర్సింహ, అంబటి గిరిబాబు, ఇంజమూరి శ్రీను, బత్తుల సువర్ణ, మాదుగుల స్వర్ణలత, కట్ట జ్యోతి, పులిపలుపుల అండాలు, ఏర్పుల పద్మ , అధికారులు డి ఈ వెంకటేశం, ఏఈ సందీప్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మోటార్స్ & ఎలక్ట్రికల్ సానిటరీ షాప్స్ అసోసియేషన్ నుంచి చైర్మన్‌కు ఘన సన్మానం

**భువనగిరి పట్టణం, ఫిబ్రవరి 25 (జనం సాక్షి)**
భువనగిరి పట్టణంలో మోటార్స్ ఽ ఎలక్ట్రికల్ సానిటరీ షాప్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఘన సన్మానం నిర్వహించారు. పట్టణ అభివృద్ధి దిశగా నూతన పాలకవర్గం చేపట్టనున్న కార్యక్రమాలకు సంఘం తరపున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అమర్ లింగం, జక్కయ్య ఓం ప్రకాష్, టెక్సమో మోటార్స్ రామకృష్ణ, ముత్యం రెడ్డి, ఆరె జాంగిర్ తదితర సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్‌లు సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పట్టణ అభివృద్ధిలో వ్యాపార వర్గాల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## 2 నెలల పసికందు నీ తొక్కి చంపిన అగ్రకులస్థులు..!

**బోగోజు మహేశ్వర చారి, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉప-అధ్యక్షులు , బిసి, ఎస్సీ,ఎస్టీ జేఏసీ జిల్లా కో కన్వీనర్**



**పి.ఏ.పల్లి,ఫిబ్రవరి 25(జనంసాక్షి)**
నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామం మల్లన జాతరలో దర్శనానికి 100 రూపాలు లేదన్న కారణంగా ఆలయంలోకి ప్రవేశించిన బీసీ చాకలి కులానికి చెందిన యువకుడు మరియు అదే కుటుంబానికి చెందిన కోడలు మాదిగ అని ఆ కుటుంబాన్ని ఉత్సవ నిర్వహక కమిటీగా ఉన్నటువంటి అగ్రకుల రెడ్లు అత్యంత పాశవికంగా మహిళలపై దాడి చేసి,రెండు నెలల పసికందు బేబీ మౌనిక ని కాళ్లతో తొక్కి చంపిన సంఘటన మానవ సమాజానికే సిగ్గు చేటు అని అన్నారు.తన భర్తను కొబ్బరి కాయలు స్టోర్ చేసే గది లో వేసి ఆ రెడ్లు చావా కొడుతుంటే దయచేసి నా పసి బిడ్డను చూసి అయిన నా భర్తను వదిలిపెట్టండి అని ఆ మహిళ వేడుకున్న కూడా పిల్ల లేదు..పాడు లేదు అని అహంకారం తో ఊగిసలాడుతున్న ఆ రెడ్లు 2 నెలల పసికందు అని కూడా చూడకుండా కాలి కింద పెట్టీ నలిమి చంపేయడం జరిగింది అని,ఈ దుర్మార్గ సంఘటనలో నిందితులు గా ఉన్న కాంగ్రెస్ సర్పంచ్ తుకారాం రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, కన్నిరెడ్డి,కటికి నరేష్,సతీష్ రెడ్డి,మాధవరెడ్డి లను అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని అన్నారు. పరారీలో ఉన్న నిందితులందరినీ త్వరితగతిన అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరిచి శిక్షపడేలా చూడాలన్నారు.సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత జిల్లాలోనే ఇలాంటి ఘటన జరగడం దీనిని ప్రభుత్వం సీరియస్ గా తీసుకోలేకపోవడం దారుణమని,ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి నిందితులకు శిక్ష పడేలా చూడాలని,లేని తరుణంలో ధర్మ సమాజ్ పార్టీ మరియు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ డా,,విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## సర్పంచ్ తేళ్ళూరి స్రవంతిని సన్మానించిన కుటుంబ సభ్యులు..



ఖమ్మం జిల్లా **ఫిబ్రవరి 25(జనంసాక్షి)**
ఖమ్మం జిల్లా కొనిజర్ల మండల పరిధిలోని కొండ వనమాల గ్రామ సర్పంచిగా ఇటీవల ఎన్నికైన తెల్లూరి స్రవంతిని ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు వైరాలోని నందిగామ యలమంద స్వగృహంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు... విద్యావంతురాలైన తెల్లూరి స్రవంతి సర్పంచ్ గా ఎన్నిక కావటం గర్వంగా ఉందని... గ్రామానికి మంచి పరిపాలన అందించాలని.. మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని వారు ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో నందిగామ ఎలమంద అన్నమ్మ దంపతులు, పాస్టర్ తేళ్ళూరి ప్రసాద్, మేరీ రత్నకుమారి, వేల్పుల రాజారావు, భవాని,నందిగామ మనోహర్, నందిగామ కిరణ్ కుమార్, నందిగామ ప్రేమ్ కుమార్, దయామని, నాగలక్ష్మి, కళ్యాణి, కారుమంచి సుదర్శనం, విక్టోరియా, కారుమంచి నీలమ్మ, బాలమర్తి నగేష్,ధనలక్ష్మి,కోటా రమా, దోర్నాల బాబు విజయలక్ష్మి, తెళ్లూరి ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు..

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు

**దమ్మపేట.ఫిబ్రవరి25(జనంసాక్షి):**
డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష విధించిన దమ్మపేట జడ్జి, కంటిపల్లి కాంతారావు, తండ్రి పేరు వీరయ్య, గ్రామం నెమలి పేట, కుకునూరు మండలం,మరో ముగ్గురు వ్యక్తులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున జరిమానా విధించారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అశ్వరావుపేట సీఐ



**అశ్వరావుపేట ఫిబ్రవరి 25 (జనంసాక్షి):**
పరీక్ష కేంద్రాలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు, పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు తనిఖీ చేశారు, పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు, జిరాక్స్ మిషన్లు అన్ని మూసేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు, పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలు చేయాలి, హరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన సీసీటీవీ మానిటరింగ్ ఏర్పాటు చేయాలి.

## విద్యార్థులకు భాషా నైపుణ్యం పెంపొందించడంలో

# భాషా ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క చేతుల మీదగా క్యాలెండర్ ఆవిష్కరణ





**కామేపల్లి,ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** కామేపల్లి మండల పరిధిలోని కొత్త లింగాల ఎక్స్ రోడ్డు యందు విలేకరులతో రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత్ పరిషత్తు జిల్లా అధ్యక్షుడు లావుడియా రవికుమార్ చౌహన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు నూతన క్యాలెండర్ ను తన మధిర క్యాంప్ ఆఫీసులో ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్ర నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల పలు సమస్యలను దశలవారీగా పరిష్కారం చేస్తామని పేర్కొన్నారు. విడతలవారీగా ఉద్యోగ, ఉపాధ్యాయుల పలు సమస్యల పరిష్కారం కొరకు నెలల వారిగా బడ్జెట్ విడుదల చేస్తున్నామని తెలిపారు. సిపిఎస్ ఉద్యోగులకు డిఏ బకాయి మంజూరు త్వరలో చేస్తామన్నారు. రాష్ట్రలోని ఉపాధ్యాయులకు జీవిత బీమా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. హెల్త్ స్కీమ్ ప్రవేశపెడుతున్నామని చెప్పారు. మన రాష్ట్రంలో భాషా పండితుల దశాబ్దాల కలను నెరవేర్చి భాషా పండితుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది అని వారు అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని, అది రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతోనే సాధ్యమైందని పేర్కొన్నారు. విద్యార్థులలో భాషా నైపుణ్యాలని పెంపొందించడం వల్ల మరింత అభివృద్ధి సాధించగలరని అన్నారు. మన రాష్ట్రంలో విద్యార్థులకు భాషా పట్ల పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో భాషా ఉపాధ్యాయుల కృషి చాలా కీలకమని తెలిపారు . విద్యార్థులలో భాషా నైపుణ్యం పెంపొందించడంలో ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు ఖమ్మం జిల్లా అధ్యక్షులు లావుడ్యా రవికుమార్ చౌహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు మత్రు నాయక్ మాట్లాడుతూ మన భాషా పండితుల ఆత్మగౌరవాన్ని పెంపొందించిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భాషా పండితుల పదోన్నతుల కలల సహకారంలో మన రాష్ట్ర అధ్యక్షులు శానమోని నర్సింహులు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశి కుమార్ యాదవ్ కృషి వల్ల సాధించడం జరిగిందని అన్నారు. రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖలో ఖమ్మం జిల్లా నుండి వై.సుచరితని అజ్మీరా బాబురావుని రాష్ట్ర బాధ్యులలో చేర్చుకోవడం ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు ఎన్నడు లేని విధంగా వ్యక్తిగత జీవిత బీమా ను కల్పించడం హెల్త్ స్కీమును ప్రవేశపెట్టడం వంటి మంచి కార్యక్రమాలను చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క కి పలు ఉపాధ్యాయ సమస్యలను వివరించారు. అందులో రాష్ట్రంలో మిగిలిన భాష ఉపాధ్యాయులను కూడా పదోన్నతులు కల్పించాలని, ఉద్యోగ ఉపాధ్యాయుల పి ఆర్ సి మంజూరు చేయాలని అన్నారు. డిఎ బకాయిలు విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల పలు సమస్యలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి విన్నవించగా ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క వారి విన్నపాన్ని సానుకూలంగా స్పందించారు. అనంతరం అదే క్యాంప్ ఆఫీస్ లో వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్, మాజీ ఎమ్మెల్సీపోట్ల నాగేశ్వరావు, మాజీ డిసిసి జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గ ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు గూగులోత్ చింటూ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవుసింగ్, సాములు, కభీర్,రామకృష్ణ, మోహన్, శ్రీనివాస్, బంగారు, జుంకీలాల్, భద్రాజి, భద్రు, హుస్సేన్, రమేష్, రవి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ విద్యార్థుల వీడ్కోలు వేడుక

**ఖమ్మం, (జనంసాక్షి):**
స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా సాగాయి. పాఠశాల విద్యార్థుల నృత్యాలు , ఆటపాటలు, కేరింతలతో గురువుల ఆశీస్సుల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిధులుగా ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు డా.కూరపాటి ప్రదీప్ కుమార్, స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు, కొండా కృష్ణవేణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. ఈ వేడుకలో డా.కూరపాటి ప్రదీప్‌కుమార్ గ మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతిలో తల్లిదండ్రులు, గురువుల పాత్ర చాలా గొప్పదని అన్నారు. వారిని నిత్యం గౌరవించాలంటూ చదువుతోపాటు ఆటల మీద కూడా శ్రద్ధ పెట్టాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు సిన్సియారిటి, సోషల్ సర్వీస్, సాక్రిఫైస్ అలవర్చుకొని సామాజిక బాధ్యతను కలిగి గెలుపు కొరకు నిరంతరం ప్రయత్నం చేయాలని, పిల్లలలో స్ఫూర్తిని కలిగించే సందేశాన్ని ఇచ్చారు. విద్యార్థుల పట్ల అంకిత భావంతో క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను భావిసమాజాన్ని నిర్మిస్తూ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న రెజొనెన్స్ మేనేజ్‌మెంట్‌ను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను అని తెలియజేశారు. ఈ వేడుకకు రావడం ఎంతో ఆనందంగా ఉందని అంటూ 10వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలతో అత్యధిక మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించాలంటూ ఆశీర్వదించారు. స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు "వీడ్కోలు"ను అందిస్తున్న 9వ తరగతి విద్యార్థులను అభినందిస్తూ ప్రతి విద్యార్థి సోషల్ మీడియాకు దూరంగా ఉండి పుస్తకపఠనాన్ని అలవాటు చేసుకుని జ్ఞానాన్ని పొందాలని తెలియజేశారు. 10వ తరగతి విద్యార్థులను చక్కటి ప్రణాళికలతో పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. విద్యార్థులు నిబద్దత, క్రమశిక్షణ, అవగాహన, చిత్తశుద్ధి మరియు సృజనాత్మకత వంటి నైపుణ్యాలను కలిగి ఉపాధ్యాయులు చెప్పే విషయాలను పరిశీలిస్తూ, తార్కిక ఆలోచనలతో జ్ఞానాన్ని పొందుతూ 10వ తరగతిలో పతి విద్యార్థి మంచి మార్కులతో పాటు స్టేట్ ర్యాంక్ సాధించాలని కోరుకుంటూ విద్యార్థులను ఆశీర్వదించి అందరికి వీడ్కోలు వేడుక శుభాకాంక్షలు తెలియజేసారు. స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే తనలోని చెడు అలవాట్లకు వీడ్కోలు చెప్పాలని, తల్లిదండ్రుల మాటలను గౌరవించాలని చెప్పారు. 10వ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని వారిని ఆశీర్వదించారు. ఈ వేడుకలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు భోదనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు.










## విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుండాలి : ఏపీడి జంగారెడ్డి



**సంస్థాన్‌నారాయణపురం ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల లో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో మెరిట్ రివిజన్ బుక్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఆర్డిఏ ఏపిడి జంగారెడ్డి హాజరై మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులు కూడా పోటీ ప్రపంచంలో ముందుండాలని విద్యార్థి దశలో సరైన మార్గదర్శకత్వం ఉంటే మంచి ఫలితాలు సాధించవచ్చు అని అన్నారు. ముఖ్యంగా పరీక్షల ముందు పునఃశ్చరణకు ఇవి దోహదపడతాయని తెలిపారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చలం పాండురంగారావు మాట్లాడుతూ వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ప్రత్యేకంగా సిద్ధం చేసిన మెరిట్ రివిజన్ పుస్తకాలను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, డిఆర్డిఏ మండల సిసి విష్ణు, సీపీఐ మండల కార్యదర్శి మాజీ సర్పంచ్ దుబ్బాక భాస్కర్, జర్నలిస్టులు కలకొండ సంజీవ, చిలివేరు సంజీవ, ఈద మల్లయ్య, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

చంద్రుగొండ, ఫిబ్రవరి 25( జనం సాక్షి ):
మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ తాసిల్దార్ సంధ్యారాణికి వినతి పత్రం అందజేశారు. బుధవారం మండల కేంద్రంలో చంద్రుగొండ అన్నపురెడ్డిపల్లి మండలాల మలిదశ ఉద్యమకారులు సమావేశం నిర్వహించి ఉద్యమకారులకు ప్రభుత్వ పథకాలను అందజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి నిధులు ఇవ్వాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల అధ్యక్షులు గాదె లింగయ్య ప్రధాన కార్యదర్శి షేక్ జాఫర్ సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ ఉమర్ రామిశెట్టి సైదయ్య వేముల హరీష్ గుగులోత్ రమేష్ ఆకుల శ్రీనివాస్ జాకీ హుస్సేన్ నాగేష్ రెడ్డి షేక్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



# అస్తవ్యస్తం.. అగమ్యగోచరం

- సిబ్బంది కొరతతో వసతిలో విద్యార్థుల ఇక్కట్లు
- అవసరం లేని చోట పరిమితికి మించి సిబ్బంది
- అనవసర డిప్యూటేషన్లతో ఆగమాగం
- పాలనపై సరియైన దృష్టి సారించని జిల్లా యంత్రాంగం
- ఇదీ ఖమ్మం గిరిజన అభివృద్ధి శాఖలో పరిస్థితి

**ఖమ్మం, (జనంసాక్షి ) :**
– ఖమ్మం నగరంలోని ఒక పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో 200 కు పైగా విద్యార్థులు వసతి పొందుతున్నారు. వసతి గృహం నిర్వహణ కోసం ప్రతి వందమంది విద్యార్థులకు ముగ్గురు నాలుగో తరగతి సిబ్బంది అవసరం. కాగా 100 మందికి పైగా మరో 50 మంది పెరిగితే ఒక్కొక్కరు చొప్పున, 200 మంది విద్యార్థులు ఉంటే ఐదుగురు నాలుగో తరగతి సిబ్బంది ఉండాలి. అయితే ఈ వసతి గృహంలో సుమారు 230 మందికి పైగా విద్యార్థులు ఉండగా నలుగురు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించేందుకు డైట్ చార్జీలు పెంచడంతో మెనూ చార్ట్ మారింది. ఫలితంగా పూరీలు, పులిహోర, ఇడ్లీలు, వారానికి రెండుసార్లు మాంసాహారం ఇలా విద్యార్థులకు పౌష్టికాహారం అందించాల్సి ఉంది. అయితే సిబ్బంది కొరత వల్ల వసతి గృహ నిర్వహణ చాలా కష్టతరంగా మారింది. దీంతోపాటు వసతిగృహ నిర్వహణలో చాలా ముఖ్యమైన పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల శుభ్రత, నీటి ట్యాంకుల శుభ్రతను నాలుగో తరగతి సిబ్బంది చేయాల్సి ఉంది. వీరి సంఖ్య తక్కువగా ఉండటంతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

ఖమ్మంలోని మరో పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో 200 పైగా విద్యార్థినిలు వసతి పొందుతున్నారు. ఇక్కడ సైతం ఐదు మంది నాలుగో తరగతి సిబ్బంది ఉండాల్సి ఉండగా కేవలం ముగ్గురు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. దీని ఫలితంగా విద్యార్థులకు మెనూ అందించడంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

భద్రాచలం ఐటీడీఏ అనుబంధంగా ఖమ్మం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ పనిచేస్తోంది. ఈ శాఖ పరిధిలో జిల్లా వ్యాప్తంగా ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు 30 ఉన్నాయి. వీటిని నిత్యం పర్యవేక్షించేందుకు ఖమ్మం, వైరా



కేంద్రాలుగా ఏటీడీవో కార్యాలయాలు ఉన్నాయి. వీటన్నిటిని సమన్వయం చేస్తూ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయం ఐడిఓసి నుండి పనిచేస్తుంది. అయితే ఇటీవల ఆ శాఖలో చోటు చేసుకుంటున్న పరిణామాలు చూస్తుంటే పాలన గాడి తప్పినట్లు కనిపిస్తోంది. జిల్లా కార్యాలయంలో ఉండాల్సిన ఏటీడీవో కార్యాలయాలు ఖమ్మం, వైరా కేంద్రాలుగా పని చేయడం, ఖమ్మంలో ఏటీడీవో కార్యాలయం ఏర్పాటు చేయడం వల్ల వసతి గృహ సంక్షేమ అధికారికి ఆ వసతిలో కార్యాలయం లేకుండా పోవడం ఆ సంక్షేమ అధికారికి ఇబ్బందిగా మారింది. ఈ రెండు ఏటీడీవో కార్యాలయాలకు మెయింటనెన్స్ కోసం ప్రభుత్వ సొమ్ము విద్యుత్ బిల్లులు, ఇతర నిర్వహణ ఖర్చుల రూపంలో దుబారా కావడంతో పాటు వసతి గృహాన్ని పర్యవేక్షిస్తూ విద్యార్థుల బాగోగులు చూడాల్సిన వసతి గృహ సంక్షేమ అధికారి వైరా ఏటిడిఓ కార్యాలయానికే పరిమితం కావడం ఆ శాఖలో పాలన గాడి తప్పింది అనడానికి నిలువెత్తు నిదర్శనం గా కనిపిస్తుంది.

**సంస్కరణలు చేపడితేనే మేలు..**

జిల్లాలో ఉన్న రెండు ఏటీడీవో కార్యాలయాల్లో ముగ్గురు నాలుగో తరగతి సిబ్బంది పని చేస్తున్నారు. ఈ రెండు కార్యాలయాలను జిల్లా అధికారి కార్యాలయానికి తరలిస్తే ఆయా కార్యాలయాల మెయింటెనెన్స్ ఖర్చులు తగ్గడంతో పాటు, ఈ ముగ్గురిని మూడు వసతిగృహాలకు కేటాయిస్తే అక్కడ వసతి గృహాల నిర్వహణ బాగుపడుతుంది. ఖమ్మం ఏటీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న ఒక జూనియర్, ఇద్దరు బోధన సిబ్బందిని జిల్లా కార్యాలయానికి తీసుకువస్తే పరిపాలన సౌలభ్యం పెరుగుతుంది. వీరితోపాటు వైరా ఏటిడిఓ కార్యాలయంలో పనిచేస్తున్న వసతి గృహ సంక్షేమ అధికారిని తనకు కేటాయించిన వసతి గృహానికి పంపిస్తే వసతి గృహాలపై ఇన్చార్జిల పాలనను తొలగించవచ్చు. ఇక ఖమ్మం కేంద్రంగా ఉన్న ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్ లో ఇద్దరు నాలుగో తరగతి సిబ్బంది పనిచేస్తున్నారు. ఇక్కడ పనిచేసే ఇద్దరినీ మరో రెండు వసతిగృహాలకు పంపిస్తే ఆ వసతి గృహాల్లోనూ పరిపాలన మెరుగుపడి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది. జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి పాలనపై ప్రత్యేక దృష్టి సారించి సంస్కరణలు చేపడితేనే వసతుల నిర్వహణ సులభతరం అవుతుంది. లేనిపక్షంలో పాలన మరింత గాడి తప్పే అవకాశం ఉంది.



## పశువుల ఆసుపత్రిని పరిశీలించిన దుద్దుకూరి

**ఖమ్మం, (జనంసాక్షి):**
జూలూరుపాడ్ మండల పరిధిలోని గుండెపుడి గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న పశువుల ఆసుపత్రిని జిల్లా కాంగ్రెస్ నాయకుడు దుద్దుకూరి సుమంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ ఆసుపత్రి భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని, ఉపయోగానికి అనర్హంగా మారిందని తెలిపారు. ఏ సమయంలో ఏ ప్రమాదం సంభవించవచ్చో తెలియని దయనీయ పరిస్థితిలో భవనం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలతో పాటు పశువుల భద్రత దృష్ట్యా ఈ భవనాన్ని పూర్తిగా కూల్చివేయాలని డాక్టర్ సందీప్‌ను కోరారు. దీనిపై డాక్టర్ సాయి సందీప్ వెంటనే స్పందించి, పై అధికారులతో సంప్రదించి భవనం తొలగింపుకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సమస్యను రాందాస్ నాయక్ కి దుద్దుకూరి సుమంత్ ఫోన్ ద్వారా వివరించారు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సంబంధిత అధికారులతో మాట్లాడి కొత్త పశువుల ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గారికి దుద్దుకూరి సుమంత్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ సాయి సందీప్, స్థానిక వెటర్నరీ సిబ్బంది, సెక్రటరీ రవి, మాజీ సొసైటీ సభ్యులు కళ్యాణపు నరేష్, వార్డు సభ్యులు తూము కోటయ్య, భూక్యా నర్సింహారావు, పొనుగుపాటి సుధీర్, పునాటి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి : లింగాల కమల్ రాజు

**మధిర, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):**



బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతుల పొలాలను మండల స్థానిక నాయకులతో కలిసి నష్టపోయిన పంటలను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, స్థానిక శాసనసభ్యులు బట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పంట నష్టం జరిగితే రైతులని కనీసం ఆదుకోవడం, మేము అండగా ఉంటాం అని చెప్పే నాధుడే లేరన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇదే బోనకల్ చింతకాని మండలాలలో పెద్ద ఎత్తున మొక్కజొన్న మిర్చి సాగు రైతులు ఉండడంతో, ఆనాటి ప్రభుత్వం హయాంలో అకాల వర్షాలు వచ్చి పంట నష్టం జరిగితే స్వయంగా ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు స్వయంగా బోనకల్ మండలం రావినూతల వచ్చి రైతులతో మాట్లాడి నష్టపోయిన పంటలను చూసి రైతులకి నష్టపరిహారం అందించారని తెలిపారు. కానీ 420 అబద్ధాలు ఆడి అధికారములో వచ్చిన కాంగ్రెస్ పార్టీ, రైతు పక్షపాతిని అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ రైతులకి పంట నష్టం జరిగే అల్లాడిపోతుంటే కనీసం ఓదార్చే నాధుడే లేకపోయే ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితులను రైతాంగం ఆలోచన చేసి సరైన సమయంలో ఇలాంటి వారికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బానోత్ కొండ, సిపిఎం పార్టీ నాయకులు పారుపల్లి చేందు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు వంగల కృష్ణ, మాజీ సర్పంచ్ జెర్రీ పోతుల రవి, సీనియర్ నాయకులు స్వామి దాస్, రాపల్లి గ్రామ ఉపసర్పంచ్ గంగ దేవుల రామక్రిష్ణ, రామిసెట్టి రవి, యువజన నాయకులు గుడిద శ్రీరామ్, యువజన నాయకులు నాగేశ్వరరావు, చెపూరి వెంకట్ నారాయణ తదితర మండల గ్రామ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని పలు తరగతి గదులలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను అడిగి అక్కడి పరిసరాలను పరిశీలించారు. సీసీ కెమెరాల నిఘాలో ప్రశ్నాపత్రాలను ఓపెన్ చేసి ఇన్విజిలెటర్లకు అందజేసే గదిని కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో పరీక్షల నిర్వహణ సజావుగా ఉండేలా చర్యలు చేపట్టాలని, పరీక్షల నిర్వహణకు సంబంధించిన పలు సూచనలను చేశారు.

### జగత్‌పల్లిలో మహిళా శక్తి భవనానికి శంకుస్థాపన

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి):
మండలం లోని జగత్‌పల్లి గ్రామంలో మహిళా శక్తి భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ గీతా మహేష్ యాదవ్ శంకుస్థాపన చేశారు. గ్రామ మహిళల సాధికారతకు ఈ భవనం కేంద్రంగా నిలవనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.ఏ.ఈ దామోదర్, ఏపీఓ తార్య నాయక్, వార్డ్ సభ్యులు ఉడుతల భవాని, కోటేష్, కొంతం సరళ, కిరణ్, ఫకీరు, అక్షయ, రాఘవేందర్, ఫకీర యాదిరెడ్డి, సి.సి లక్ష్మి, ఉడుతల మంగ, బింగి లత, నోముల తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుగొండ గిరిజన ఆశ్రమ పాఠశాలలో సక్రమంగా మెనూ అమలు చేయాలి

చంద్రుగొండ, ఫిబ్రవరి 25( జనం సాక్షి ):
చంద్రుగొండ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అల్పాహారం అందజేయాలని జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ డిమాండ్ చేశారు. బుధవారం గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల నుండి పలు ప్రశ్నలు వేసి ఆశ్రమ పాఠశాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారులు పర్యవేక్షణ కరువైందని విద్యార్థులకు రావాల్సిన అన్ని వసతులను మినులను పాటించే విధంగా అధికారులు దృష్టి సారించాలని కోరారు.

